క్లుప్తంగా

సీపీఎస్‌ను రద్దు చేయాలి

రాష్ట్ర నాన్ గెజిటెడ్ ఉద్యోగుల అసోసియేషన్



కందుకూరు ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

కందుకూరు: సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర నాన్ గెజిటెడ్ ఉద్యోగుల అసోసియేషన్ కార్యనిర్వాహక కార్యదర్శి ఎండీ గౌస్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉద్యోగులు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీపీఎస్ రద్దు కోసం రెండు దశాబ్దాలుగా నిరీక్షిస్తున్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి స్పందించి సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేసి ఉద్యోగులకు అండగా నిలబడాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రాజు, రాజేశ్వరి, షేక్ ఆయూబ్, విశ్వనాథ్, ప్రశాంత్, అవినాష్, రాజు, బాల్‌రాజ్, నర్సింహ, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అమావాస్య పూజలు



కేంద్రంలో ప్రవచనాలు చేస్తున్న గురూజీ అనిల్‌కుమార్‌జోషి

కందుకూరు: మండలంలోని పులిమామిడి పరిధిలోని శ్రీనిఖిల్ చేతనా కేంద్రంలో అమావాస్యను పురస్కరించుకుని బ్రహ్మశ్రీ గురూజీ అనిల్‌కుమార్‌జోషి ఆధ్వర్యంలో సోమవారం హోమాన్ని నిర్వహించారు. హోమం, అనంతరం పూర్ణాహుతి నిర్వహించారు. భక్తులకు గురూజీ ఆశీర్వాదాలతో పాటు అన్నప్రసాదం అందించారు. ఈ సందర్భంగా గురూజీ ప్రవచనాలు చేశారు. ప్రతిఒక్కరూ నిత్యం భగవంతుడి సేవలో కొంత సమయాన్ని గడపాలన్నారు. దీంతో ఆధునిక సమాజంలో ఆటుపోట్లను ఎదుర్కొనే శక్తి వస్తుందన్నారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నీరు నిలువకుండా చర్యలు



పనులు పరిశీలిస్తున్న డీసీ యాదయ్య

ఎల్‌బీనగర్: లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలువకుండా చర్యలు తీసుకుంటున్నామని హయత్‌నగర్ సర్కిల్ డీసీ తిప్పర్తి యాదయ్య తెలిపారు. గత మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సోమవారం అధికారులతో కలిసి ఆయన లోతట్టు ప్రాంతాలను పరిశీలించి వరద సాఫీగా పారేలా పనులు చేపట్టారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ.. లోతట్టు ప్రాంతాల వాసులు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి ఇబ్బందులు తలెత్తితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకు రావాలన్నారు. ఆయన వెంట ఎస్ఈ అశోక్‌రెడ్డి, ఈఈ రమేష్‌బాబు, ఏఈలు రాకేష్, నాయక్ ఉన్నారు.

చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం



సీఎం రేవంత్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న పార్టీ శ్రేణులు, చేనేత కార్మికులు

ఆమనగల్లు: చేనేత కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. నేతన్నకు చేయూత పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.90 కోట్లు విడుదల చేసింది. ఈ నేపథ్యంలో సోమవారం పార్టీ శ్రేణులు, చేనేతకార్మికులు జాతీయ రహదారిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, జగన్, గుర్రం కేశవులు, ప్రసాద్, శివలింగం, ఖాదర్, కృష్ణనాయక్, మైసయ్య, వస్పుల శ్రీశైలం, శ్రీకాంత్, సురేశ్, ఖలీం, మల్లేశ్, నాజర్, విజయ్, ఫరీద్, అలీం, శ్రీనునాయక్, బాబా, శేఖర్, చేనేత కార్మికులు శ్రీను, పురుషోత్తం, సత్యనారాయణ, సత్తయ్య, రంగయ్య, చంద్రశేఖర్, బుచ్చయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.

జనంమెచ్చిన నేతకు.. జేజేలు



కందుకూరు: చౌరస్తాలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు



మహేశ్వరం: వైఎస్సార్ విగ్రహం వద్ద నాయకుల నివాళి

కందుకూరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గాదెకుమార్ ఆధ్వర్యంలో సోమవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ మండల ఉపాధ్యక్షుడు సయ్యద్ అజీజ్ మాట్లాడుతూ.. వైఎస్ఆర్ సంక్షేమ పాలనతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజల మనసులను గెలిచాయన్నారు. కార్యక్రమంలో నాయకులు బాబు, సుధాకర్‌రెడ్డి, కృష్ణ, జగదీష్, పాండురంగారెడ్డి, రాంరెడ్డి, కుమార్, అనిల్, యాదగిరి, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ చొరవతోనే అభివృద్ధి

మహేశ్వరం: దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి చొరవతో మహేశ్వరం అన్ని రంగాల్లో దూసుకెళ్లిందని కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు కాకి ఈశ్వర్ ముదిరాజ్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతిని నిర్వహించారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. పేదల సంక్షేమం కోసం వైఎస్సార్ నిరంతరం కృషి చేశారన్నారు. ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇళ్ల పథకం, పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఫీజు రీయంబర్స్‌మెంట్, తాగు, సాగు నీరు అందించడానికి జలయజ్ఞం, పింఛన్లు వంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన మహానుభావుడన్నారు. వైఎస్సార్‌కు మహేశ్వరం ప్రజలు ఎప్పుడూ రుణపడి ఉంటారన్నారు. కార్యక్రమంలో శివగంగ రాజరాజేశ్వర ఆలయ చైర్మన్ అల్లె కుమార్, నాయకులు రాజునాయక్, శివ, లాజర్, రాఘవేందర్‌రెడ్డి, జంగయ్య, శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్, భిక్షపతి, రవీందర్‌నాయక్, నర్సింహగౌడ్, సేవ్యానాయక్, పాండుయాదవ్, శశికాంత్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నాగారంలో..

మండలంలోని నాగారంలో దివంగత నేత వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేశారన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కావలి దశరథ, నాయకులు యాదయ్య, రాజుముదిరాజ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పుగడ్డ తండాలో..

ఉప్పుగడ్డ తండాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు రాజునాయక్, శంకర్‌నాయక్, శ్రీనివాస్‌నాయక్, రవినాయక్, గణేష్‌నాయక్, వినోద్‌నాయక్, రవి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ యాదిలో..

మీర్‌పేట: దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం మీర్‌పేట కార్పొరేషన్ పరిధి మందమల్లమ్మ చౌరస్తాలో పీసీసీ ప్రచార కమిటీ కార్యవర్గ సభ్యుడు సామిడి గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డితో కలిసి గోపాల్ రెడ్డి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పేద ప్రజల కోసం వైఎస్ఆర్ చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సామిడి చరణ్‌రెడ్డి, నాయకులు అరుణ యాదగిరిరావు, రవీందర్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



మీర్‌పేట: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న తీగల కృష్ణారెడ్డి, సామిడి గోపాల్‌రెడ్డి

నిత్యావసర సరుకుల పంపిణీ



పహాడీషరీఫ్: నిత్యావసర సరుకులు అందజేస్తున్న దేప భాస్కర్‌రెడ్డి

పహాడీషరీఫ్: వరదలకు నష్టపోయిన కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మహేశ్వరం నియోజకవర్గ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి అన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం జల్‌పల్లి మున్సిపాలిటీలోని వరద ముంపునకు గురైన బస్తీలో ఉచితంగా బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివంగత ముఖ్యమంత్రి పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేశారన్నారు. వర్షాకాలం దృష్ట్యా ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నియోజకవర్గం చైర్మన్ యూసుఫ్ ఖాద్రీ సరుకులను అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నాయకులు యూసుఫ్ ఖాద్రీ, షేక్ హర్షద్, ధన్‌రాజ్‌గౌడ్, రవికుమార్, కౌన్సిలర్ యాదగిరి, జంగారెడ్డి, ఫజల్ ఖాద్రీ, సయ్యద్ అలీ పాషఖూ, సుమన్, మహబూబ్, షారూఖ్, అఫ్జల్, ముస్తఫా పాల్గొన్నారు.



మహేశ్వరం: ఉప్పుగడ్డతండాలో వైఎస్సార్ విగ్రహం వద్ద..

వరద సాఫీగా పారేలా చర్యలు

వనస్థలిపురం: డివిజన్ పరిధిలోని శారదానగర్‌లో వర్షపు నీరు రోడ్లపై నిలువకుండా చర్యలు చేపట్టామని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన డివిజన్ పరిధి శారదానగర్‌లో మాన్‌సూన్ సిబ్బందితో కలిసి పర్యటించారు. కాలువలో పేరుకుపోయిన చెత్తను తొలగింపజేసి వరదనీరు సాఫీగా వెళ్లేలా చర్యలు చేపట్టారు. ఆయన వెంట నరసింహారావు, యాదయ్య, మధు ఉన్నారు.

అన్నదానం

మలక్‌పేట: సామాజిక సేవలతో సంతృప్తి కలుగుతుందని మూసారంబాగ్ జ్ఞానదీప్ టవర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు రవీందర్ అన్నారు. సోమవారం దిల్‌సుఖ్‌నగర్ మారుతిమందిర్ వద్ద స్థానిక వ్యాపారులు ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ సామాజిక సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బుజ్జినాయుడు, శ్రీపాద్, గణేష్ పాల్గొన్నారు.

రైతు బజార్‌లలో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజార్‌లలో కూరగాయల ధరల వివరాలు టమోటా రూ.21, వంకాయ రూ.23, బెండ రూ.28, పచ్చిమిర్చి రూ.45, కాకరకాయ రూ.26, బీరకాయ రూ.35, కాలిఫ్లవర్ రూ.18, క్యాబేజీ రూ.15, క్యారెట్ రూ.50, దొండ రూ.40, ఆలుగడ్డ రూ.38, ఉల్లిగడ్డ రూ.44, గోకరకాయ రూ.28, దోసకాయ రూ.13, సొరకాయ రూ11, పొట్లకాయ రూ.13, అరటికాయ రూ.11, చిక్కుడుకాయ రూ.65, అర్వి రూ.40, మునగ రూ.28, చిలుకడ దుంప రూ.50, బీట్‌రూట్ రూ.28, కీర రూ.23, బీన్స్ రూ.95, క్యాప్సికమ్ రూ.50. ఈ ధరలు మంగళవారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

ముంపు బారిన పడకుండా చేశాం



మాట్లాడుతున్న కార్పొరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి

వనస్థలిపురం: గతంలో వర్షాకాలంలో డివిజన్ పరిధిలోని క్రిస్టియన్ కాలనీ, గుంటి జంగయ్యనగర్, అభ్యుదయనగర్, జనప్రియహోమ్స్ తదితర కాలనీలు ముంపునకు గురయ్యేవని ఈసారి భారీ వర్షాలు కురిసినా ఆ పరిస్థితి లేకుండా చేశామని వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని క్రిస్టియన్ కాలనీలో పలు కాలనీల సంక్షేమ సంఘాల నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. క్రిస్టియన్ కాలనీలో కొత్తగా ట్రంక్‌లైన్ నిర్మాణం చేపట్టి సమస్యను పరిష్కరించామని అన్నారు. జాతీయ రహదారి ఎత్తు పెంపుతో అభ్యుదయనగర్, జనప్రియహోమ్స్ కాలనీలు ముంపు బారినపడే అవకాశం ఉండగా సంబంధిత అధికారులతో మాట్లాడి వరద సాఫీగా పారేలా పైపులైన్లను వేయించి నాలాకు కలపడం జరిగిందన్నారు. అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరడం జరిగిందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవతో ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించుకుని కాలనీలలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ కాలనీ అధ్యక్షుడు దేసాని హరీందర్‌రెడ్డి, నాగార్జున కాలనీ అధ్యక్షుడు లట్టుపల్లి మోహన్‌రెడ్డి, అభ్యుదయనగర్ కాలనీ అధ్యక్షుడు మోతె రంగారెడ్డి, అనిల్, సత్యనారాయణ, నరేందర్‌రెడ్డి, నలావుద్దీన్, రాములు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై స్పెషల్‌డ్రైవ్

యాచారం: పారిశుద్ధ్యంపై పంచాయతీ కార్యదర్శులు స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు. సోమవారం మండల పరిధి మాల్, యాచారం, నందివనపర్తి, గునుగల్, చింతపట్ల, నక్కర్తమేడిపల్లి, మల్కీజ్‌గూడ తదితర గ్రామాల్లో మండల పంచాయతీ అధికారి శ్రీలత స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా నీటి ట్యాంకుల శుభ్రం, మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగింప చేయించారు. అనంతరం బ్లీచింగ్‌పౌండర్ చల్లించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ముసురు వర్షం, వాతావరణ మార్పులతో విషజ్వరాలు సోకే అవకాశం ఉందని, వేడి చేసిన నీటినే తాగాలని ప్రజలకు సూచించారు. జ్వరాలు సోకితే వెంటనే పంచాయతీ కార్యదర్శులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు.



చౌదర్‌పల్లిలో రోడ్డుపై డ్రైనేజీ నీటిని తొలగిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, పర్యవేక్షిస్తున్న ఎంపీఓ

జాగ్రత్తలు తప్పనిసరి

తలకొండపల్లి: ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో జాగ్రత్తగా ఉండాలని ఎంపీడీఓ శ్రీకాంత్, తహసీల్దార్ రంగారెడ్డి అన్నారు. సోమవారం ఇరువురు అధికారులు మండల కేంద్రంలోని ఎస్సీ వసతి గృహం, కస్తూర్బా బాలికల విద్యాలయాలను సందర్శించారు. పరిసరాలను పరిశీలించారు. మౌలిక వసతుల గురించి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడారు. భారీ వర్షాలకు భవనాలు కురిసే అవకాశం ఉందని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని చెప్పారు. విద్యార్థుల ఆరోగ్యం ముఖ్యమని, జ్వరం, జలుబు వచ్చిన వెంటనే వైద్యులకు చూపించాలని పేర్కొన్నారు. ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు చేయించాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీఓ రఘు, డాక్టర్ స్నేహ, ఆర్ఐ మంజుల, కార్యదర్శి సత్యం పాల్గొన్నారు.

మాసబ్ చెరువు కాలువ పరిశీలన

తుర్కయంజాల్: మాసబ్ చెరువు నుంచి ఇంజాపూర్‌లోని దిలావర్‌ఖాన్ చెరువుకు నీరు పారే అలుగు కాలువను సోమవారం మున్సిపల్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు పరిశీలించారు. ఆపిల్ అవెన్యూ, ఇందిరమ్మ కాలనీల్లో ముంపు బారిన పడిన ప్రజలతో మాట్లాడి, తగిన జాగ్రత్తలను సూచించారు. కమిషనర్ అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ముంపు కాలువను పరిశీలించామని చెప్పారు. త్వరలో రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు.

అర్హులందరికీ రుణమాఫీ



ఆమనగల్లు: కోనాపూర్‌లో రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న ఏడీఏ

ఆమనగల్లు: అర్హులైన రైతులందరికీ ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని ఆమనగల్లు వ్యవసాయ శాఖ ఏడీ ఆదిలక్ష్మి చెప్పారు. ఆమనగల్లు మండలం కోనాపూర్, సీతారాంనగర్‌తండాల్లో సోమవారం కుటుంబ నిర్ధారణ కార్యక్రమంలో భాగంగా లబ్ధిపొందని వారి వివరాలను ఆమె సేకరించారు. వారి నుంచి మరలా దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ.. రుణమాఫీ పొందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సర్వే అనంతరం అందరూ లబ్ధిపొందుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌గౌడ్, ఏఈఓలు ప్రభావతి, నిఖిత, భూదేవి తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లిలో..

తలకొండపల్లి: రుణమాఫీ పొందని రైతులు ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయ అధికారి రేణుక చక్రవర్తి అన్నారు. మండల పరిధి వెల్జాల్‌లో ఆమె సోమవారం రుణమాఫీ సర్వే చేశారు. కుటుంబ సభ్యుల నిర్ధారణ అనంతరం వివరాలు సేకరించారు. సెప్టెంబర్ 7 వరకు సర్వే కొనసాగుతుందని, ప్రతి రైతు కుటుంబం తప్పని సరిగా సర్వేలో వివరాలు నమోదు చేయించుకోవాలని సూచించారు.

క్రీడలకు ప్రాధాన్యం



శ్రీనివాస్‌గుప్తా

నాగోలు: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడిగా టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా నియామకమయ్యారు. పునటి శ్రీకాంత్, నరేందర్ స్వామిను వైస్ ప్రెసిడెంట్‌గా ప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్ భాస్కర్, జాయింట్ కార్యదర్శులుగా పిల్లలమర్రి రమేశ్ నాగరాజు, కోశాధికారిగా హర్ష యాదవ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా షేక్ రేష్మా, వేణుకుమార్ సీతల్ మోహందాస్‌ను నియమించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యం ఇస్తుందన్నారు.

ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

చాదర్‌ఘాట్: గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్ రాజు సూచించారు.సోమవారం స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్టేషన్ పరిధిలో దాదాపు 70కి పైగా మండపాలకు దరఖాస్తులు వచ్చాయని ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. విద్యుత్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసుల అనుమతి ప్రకారమే గణపతి నిమజ్జన యాత్ర కొనసాగాలన్నారు. కాలనీల్లో అనుమానితులు కన్పిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

ఇబ్బందులు లేకుండా చర్యలు..

లింగోజిగూడ: వినాయక చవితి ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని ఎల్‌బీనగర్ సర్కిల్ డీసీ సేవా ఇస్లావత్ తెలిపారు. ఎల్‌బీనగర్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం ఉత్సవ సమితి సభ్యులు, కార్పొరేటర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండపాల సమీపంలో ఫాగింగ్ చేపట్టాలని సూచించారు. విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, వంగ మధుసూధన్‌రెడ్డి, బానోతు సుజాతానాయక్ పాల్గొన్నారు.

అదనపు బస్సు నడిపించండి



ఇబ్రహీంపట్నం డిపో ఎదుట నిరసన తెలుపుతున్న బండలేమూరు వాసులు

మంచాల: బండలేమూరు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని ఆ గ్రామ ప్రజలు సోమవారం ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో ఎదుట నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఉదయం 8 గంటలకు బండలేమూర్, చెన్నారెడ్డి గూడ గ్రామాలకు ప్రత్యేక బస్సును నడిపించాలని డిమాండ్ చేశారు. ఒకేఒక్క సర్వీసు ఉండడంతో ప్రాంత ప్రజలు రవాణా కష్టాలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పరిస్థితిని పరిశీలించి తక్షణమే బస్సు ఏర్పాటు చేయాలని కోరారు. దీనికి స్పందించిన సంస్థ అధికారులు.. రెండు రోజుల్లో సమస్యను పరిశీలిస్తామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ జెనిగె వెంకటేశ్, మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ, చెన్నారెడ్డి గూడ మాజీ ఉప సర్పంచ్ పిడుగు పరమేష్ తదితరులు ఉన్నారు.

పెద్దచెరువుపై సెంట్రల్ లైటింగ్



మీర్‌పేట పెద్ద చెరువు వద్ద సెంట్రల్ లైటింగ్ సిస్టంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

ప్రారంభించిన ఎమ్మెల్యే సబితారెడ్డి

మీర్‌పేట: కార్పొరేషన్ పరిధిలోని పెద్ద చెరువు సుందరీకరణలో భాగంగా రూ.1.25 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టంను సోమవారం సాయంత్రం మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చెరువులను భవిష్యత్ తరాలకు అందించడంతో పాటు రక్షించేందుకు మాజీ ముఖ్యమంత్రి సూచనతో ఎస్ఎన్‌డీపీ నాలాలకు గొలుసు కట్టు కుంటలను అనుసంధానం చేశారన్నారు. నాలుగేళ్ల క్రితం వర్షాలు వస్తే లోతట్టు ప్రాంత ప్రజలు ఆందోళన పడేవారని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. దీంతో పాటు డ్రైనేజీ నీరు చెరువుల్లో చేరకుండా ట్రంక్‌లైన్ ఏర్పాటు చేశామన్నారు.

తొందరపాటు నిర్ణయాలు వద్దు

ఇటీవల హైడ్రా కమిషనర్ మీర్‌పేట ప్రాంతంలో పర్యటించడంతో వందలాది కుటుంబాలు ఆందోళనలో పడ్డాయని, ఆస్తులు అమ్ముకుని, బ్యాంకుల్లో రుణాలు తీసుకుని ఇళ్లు కట్టుకున్నారని ఎమ్మెల్యే తెలిపారు. హైడ్రా ఏమైనా చర్యలు తీసుకుంటే ప్రాణాలు పోయే పరిస్థితి వస్తుందని, తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని ఎమ్మెల్యే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రజలను భయాందోళనకు గురిచేయవద్దని, ఎవరికీ ఇబ్బందులు కలుగకుండా బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు. కార్యక్రమంలో మేయర్ ఎం.దుర్గాదీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, స్థానిక కార్పొరేటర్ ధనలక్ష్మీరాజ్‌కుమార్, ఫ్లోర్‌లీడర్ భూపాల్‌రెడ్డి, కమిషనర్ జ్ఞానేశ్వర్, డీఈ వెంకన్న, బీఆర్ఎస్ కార్పొరేషన్ అధ్యక్షుడు కామేష్‌రెడ్డి, నాయకులు శ్రీనునాయక్, భూపేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ముంపు బాధితులు భయపడొద్దు



పహాడీషరీఫ్: ఉస్మాన్‌నగర్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

పహాడీషరీఫ్: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో జల్‌పల్లి మున్సిపాలిటీలోని బుర్హాన్‌ఖాన్ చెరువు ముంపు బస్తీని మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి సోమవారం పరిశీలించారు. ఉస్మాన్‌నగర్‌లోని కొన్ని నివాసాలు నీట మునిగిన నేపథ్యంలో మున్సిపాలిటీ అధికారులతో కలిసి పర్యటించిన ఆమె స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యను అడిగి తెలుసుకున్నారు. వరద నీటితో పాటు ఎగువ బస్తీల నుంచి వస్తున్న డ్రైనేజీ నీటితోనే బస్తీ నీట మునుగుతుందని స్థానిక మహిళలు ఆమె దృష్టికి తీసుకొచ్చారు. వరద నీరు దిగువకు వెళ్లేలా ఎస్ఎన్‌డీపీ నాలా నిర్మాణ విషయమై ఈ సందర్భంగా మున్సిపాలిటీ కమిషనర్ వాణిరెడ్డి, డీఈ వెంకన్నలతో చర్చించారు. అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు కావాల్సిన సహకారం అందించాలని సూచించారు. ముఖ్యంగా ప్రజలు వ్యాధుల బారిన పడకుండా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో చైర్మన్ అబ్దుల్లా సాది, నాయకులు కైసర్ బామ్, మజ్హర్ అలీ, వాసుబాబు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.